మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 

# వైభవంగా సలేశ్వరం లింగమయ్య ఉత్సవాలు





**లింగాల, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలో గల నల్లమల అభయారణ్యంలో వెలసిన సలేశ్వరం లింగమయ్య బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దట్టమైన నల్లమల అడవి అంతా జన సందోహంతో నిండిపోయింది. భక్తుల ఓం నమశ్శివాయ పంచాక్షరి నామ నినాదాలతో వెల్తుండడంతో అడవి ప్రతిధ్వనిస్తున్నది. పున్నమి రోజు స్వామివారి సన్నిధానం ఎదురుగా జలపాతం వద్ద పుణ్యస్నానాలు ఆచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉండడంతో పున్నమికు ముందు రోజైన సోమవారం అటు రాంపూర్ నుండి ఇటు అప్పాయిపల్లి మీదుగా సలేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు. లింగాల నుండి అప్పాయిపల్లి వరకు ఆర్టిసి బస్సులు నడిపించాల్సి ఉండగా తగినన్ని బస్సులు అందుబాటులో ఉంచలేదని భక్తులు వాపోయారు. లింగాల నుండి అప్పాయిపల్లి మీదుగా గిరిజ గుండాల వరకు ప్రైవేట్ వాహనాలు నడిచాయి. ఎంతో విశిష్టత ప్రాచుర్యం కలిగిన గిరిజ గుండాల వద్ద భక్తులు పర్యాటకులు సేదతీరి గుండంలో స్నానం చేసి శివలింగం వద్ద పూజలు చేశారు. గిరిజ గుండాల నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరం రాళ్లూరప్పులు, పొదల మధ్య రాత్రి పగలు కాలినడకన భక్తులు సలేశ్వరానికి వెళ్తున్నారు. వయోలింగభేదం లేకుండా గుంపులు గుంపులుగా వచ్చిపోయే భక్తులతో అడవి తల్లి పులకించి పోతుంటే ఎత్తు పల్లాల మధ్య ఇరుకైన మార్గాలలో భక్తులు నడుస్తూ



ఓంకారంతో, శివస మస్మరణతో అడవంతా మార్మోగింది.మోకాళ్ల కుర్వ అనే దుర్భేద్యమైన గుట్టను ఎక్కడానికి భక్తులు నానా యాతనాలు అనుభవించిన మనసులో శివుని ఆరాధిస్తూనే ప్రయాణం సాగించారు. దారి పొడవునా నీటి సౌకర్యం లేకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నాయక్ చొరవతో గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా గిరిజ గుండాల వద్ద నీటి సౌకర్యం కల్పించారు. హైదరాబాద్ విరాట్ ఇంటీరియర్స్ సంస్థ పదవ వార్షికోత్సవం జరుపుకుంటూ గిరిజగుండాల వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు టోల్ గేటు ఫీజులు వసూలు చేస్తూ భక్తులకు తనిఖీలు నిర్వహించి అటవీ లోపలికి పంపిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంతో గిరిజ గుండాల వద్ద దుకాణాలను అనుమతి ఇవ్వలేదు. దారి పొడవున డ్రమ్ములను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వస్తువులను అందులో వేయాలని అటవీ సిబ్బంది అవగాహన కల్పిస్తూ వన్యప్రాణులకు హాని కలగకుండా అటవీ పరిరక్షణ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ బీట్ ఆఫీసర్ ఖాదర్ బాషా మిగతా 2లో

# దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**- ఓట్లకోసం బిజెపి తెరపైకి మతోన్మాదం - ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా క్యాంపెన్**

**- ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ సిట్టింగ్ ఎంపి బిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి చాపకింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసిన అప్పటి పాత కాపు అభ్యర్థులతోనే మరోసారి మన్నె శ్రీనివాస్ రెడ్డి పోటీ పడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన బిజెపి అభ్యర్థి డికె అరుణ, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అప్పట్లో ఓడించారు. ఇప్పుడు కూడా వీరే తిరిగి బరిలోకి ఉండడంతో మరోసారి తానే గెలుస్తాననే ధీమ వ్యక్తం చేస్తున్నారు. బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటుగా ఆయన ప్రచారం చేస్తున్నారు. ఈ ఐదేళ్ళ కాలంలో ఎంపిగా తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బిఆర్‌యస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తించి ఓటు వెయ్యాలని కోరుతున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల అభ్యర్థులను ధీటుగా ఎదురుకుంటూ ఎన్నికల్లో దూసుకెల్తున్నారు. ఎంపిగా నామినేషన్ దాఖలు చేసిన వెంటనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సెగ్మెంట్లలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలలు డా॥ లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, యస్. రాజేందర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, అంజయ్య, పట్నం నరేందర్‌రెడ్డిలతో కలిసి మన్నె శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా అన్ని విధాల బాగుపడింది అన్నారు. తెలంగాణ సమస్యలపై కొట్లాడి ఏకైక పార్టీ బిఆర్‌యస్ అని ఆయన మిగతా 2లో

# బిజెపి, బిఆర్ఎస్ మోసపూరిత పార్టీలు

**- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బిజెపి, బిఆర్ఎస్ మోసపూరిత పార్టీల మాటలు నమ్మవద్దని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణం నందిహిల్స్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వనపర్తి పట్టణ, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి 25 రోజులు పని చేయండి, మనం వేసే ఓటు మెజారిటీతో అవతల వాళ్లు నామినేషన్ వేయాడానికి కూడా భయపడాలని, నామినేషన్ వేయాలంటే ఒకసారి ఆలోచించుకోవాలని, మేఘారెడ్డి అనే వ్యక్తి ప్రజలకు సహాయం చేసిన వ్యక్తి గాని, చేయిచాచి ఎవరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే మీరు గుడి ఎక్కండి నేను కూడా గుడి ఎక్కుతానని ఆయన సవాల్ విసిరారు. అలా అని ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఆత్మాభిమానం లేని చోట పార్టీ మారడం జరిగిందని, డబ్బుల కోసం గానీ కాంట్రాక్టల కోసం కానీ పార్టీ మారలేదని ఆయన అన్నారు. ప్రజల బలం, ప్రజల అండదండలతో నాపై ఆత్మవిశ్వాసంతో ప్రజల మన్నలను పొంది 1,07,000 ఓట్లతో నన్ను ప్రజలు గెలిపించారన్నారు. గత పాలకులు ప్రజల సొమ్ము దోపిడీ చేసి 27 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి వెల్లిపోయారని ఆయన తెలిపారు. మెడికల్ కాలేజ్ ,ఇంజనీరింగ్ కాలేజీ లో పనులలో అంతా అప్పులతో నిండిపోయాయని, వనపర్తి చరిత్రకు ఉన్న పాలిటెక్నిక్ కాలేజీ కి మరమ్మతుల కోసం 22 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అన్ని లెక్కలతో రాజీవ్ చౌక్ వస్తామని ఆయన అన్నారు. కోడంగల్ తర్వాత వనపర్తికి అంత నిధులు తీసుకుని వస్తానని ఆయన పేర్కొన్నారు. బీద వర్గాలకు, మధ్య తరగతి



కుటుంబాలకు, యువకులకు ఏమి కావాలో అన్ని తెలిసిన వ్యక్తిని, వనపర్తి అభివృద్ధి కొరకు ప్రతి వార్డు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని, అధికారులతో సంబంధిత శాఖల వారితో మాట్లాడి, పరిష్కారం కోసం చర్యలు చేపట్టామని, వనపర్తిలో కార్యకర్తల దగ్గర చర్చించి అన్ని కమిటీలను వేసి, వనపర్తి అభివృద్ధి కొరకు ఏమి కావాలి, ఏం తేవాలని చర్చిస్తానన్నారు. నేను ఎన్నికల మిగతా 2లో

# రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోవద్దు

**- రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కల్వరాల గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన భాగ్యలక్ష్మి రైస్ మిల్లును మంత్రి జూపల్లి ప్రారంభించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, వల్లభాపురం,కాల్వరాల మాజీ సర్పంచ్ లు రవీందర్ రెడ్డి, హుస్సేన్, నాయకులు నరసింహా, పెద్ద వెంకటేష్, చక్ర వెంకటేష్, వెంకట్రాజయ్య, పూరి శేఖర్, పెంటయ్య, గోపి, మహేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దేవుడు పేరిట రాజకీయం చేయడం తప్ప బిజెపికి మరొకటి రాదు అన్నారు. ముఖ్యంగా మతోన్మాదం పెంచి పోషించి ఓట్లు రాబట్టెందుకు కుట్ర పన్నుతున్నారు అన్నారు. అభివృద్ధి విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఓట్లకోసం పాకులాడుతున్న వీరిలో ఎవరైన పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? అని ప్రశ్నించారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

## వైభవంగా సలేశ్వరం లింగమయ్య ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



సూచిస్తున్నారు. డిసియం వాహనానికి 1000 రూపాయలు, నాలుగు చక్రాల వాహనాలు, ట్రాక్టర్ కు 500, ఆటోలు 300 రూపాయలు, ద్విచక్ర వాహనాలకు 100 రూపాయలు వసూలు చేస్తూ ఆర్టిసి బస్సులను మినహించారు. ప్రైవేట్ వాహనదారులు భక్తులను,పర్యాటకులను గిరిజ గుండాల వరకు మాత్రమే తీసుకెళ్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రాంపూర్ మీదుగా కూడా భక్తులు సలేశ్వరం క్షేత్రానికి రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ మోసపూరిత పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

అఫిడవిట్ చూపించిన దానికన్నా ఒక్క రూపాయి సంపాదించిన గాని, ప్రజలకు పంచి పెడతానని ఆయన వెల్లడించారు. పాత కలయికలు కొత్త కల లేకుండా కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయంతో కలిసి అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, మోదీ ప్రభుత్వం వస్తే 15 లక్షలు ఇస్తామని మోసపూరిత హామీలతో వచ్చిన పార్టీ బిజెపి పార్టీ అని, బీదల పార్టీ అంటే అది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని ఆయన అన్నారు. డబల్ బెడ్ రూమ్ లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా నీళ్లు, లైట్లు, రోడ్లు లేకుండా నిర్మాణం చేశారని, డబల్ బెడ్ రూమ్ లు కేవలం తన ఏజెంట్లు తనతో పని చేసిన వ్యక్తులకు తన బంధువులకు సంబంధించిన వ్యక్తులకు ఇచ్చారని, టిఆర్ఎస్ పార్టీ అంటే బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీ అని, అది కేవలం కవిత బెయిల్ కోసం నాటకాలు ఆడుతున్న పార్టీ బిజెపి అభ్యర్థి, తండ్రి బిఆర్.ఎస్ పార్టీలో కొడుకు బిజెపి పార్టీలో ఇక్కడ కూడా నైతిక విలువలు లేకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్రంలో అధికారం వస్తే, రాష్ట్ర అభివృద్ధి పదంలో నడపవచ్చునని, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, అప్పులు రాష్ట్రంగా మిగిల్చిపోయారని ఆయన విమర్శించారు. జర్నలిస్టు మిత్రులను గుండెల్లో పెట్టి చూసుకుంటా జర్నలిస్టు మిత్రులను గుండెల్లో పెట్టి చూసుకుంటానని, గత పాలకులు ఎకరా స్థలాన్ని వందల మంది కి రిజిస్ట్రేషన్ చేశారని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. మీకు స్థలం కేటాయిస్తే ఎటువంటి సమస్య ఉండకూడదనే నా ఆలోచన అని, నా ప్రమేయం లేని విషయాలలో కొంతమంది జర్నలిస్టు మిత్రులు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని ఆయన అన్నారు. జర్నలిస్టు సోదరులు అధైర్య పడొద్దు అని, మీరు అనుకున్న ప్లాట్లకు సానుకూలమైన అనుమతులు ఇవ్వడం కోసం నేనెప్పుడు అడ్డు కాదని, ఎన్నికల కోడ్ నేపథ్యం వల్ల ఆలస్యం ఉండొచ్చు కానీ అర్హులైన ప్రతి జర్నలిస్టుకి డబల్ బెడ్ రూమ్ ప్లాటు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అత్యవసరమైతే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తామన్నారు. కార్యక్రమానికి వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో నాగర్‌కర్నూల్ ఆత్మగౌరవ జెండా ఎగరాలే

### - సీఎం సమక్షంలో నామినేషన్ వేయనున్న డాక్టర్ మల్లురవి

### - అనంతరం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

### - డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మంగళవారం డాక్టర్ మల్లు రవి నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని, నామినేషన్ కార్యక్రమం అనంతరం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఎన్నికల ప్రచార బహిరంగ సభకు నాగర్ కర్నూలు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు నాగర్ కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ:



**రేవల్లి మేజర్ న్యూస్:** రేవల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 -2004 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అంత కలిసి అదే పాఠశాలలో వారి సొంత ఖర్చులతో సోమవారం జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న 2003-2004 సంవత్సరం పూర్వ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా అన్ని సాంప్రదాయ బద్ధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం చేశారు.ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులను, ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరినీ అభినందించారు. దాదాపుగా మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులందరికీ ఆదర్శంగా పూర్వపు విద్యార్థులు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్యార్థులు ఆటపాటలతో అందరినీ అలరించారు. శాస్త్ర బద్ధంగా పూజారులచే అన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించామని పాఠశాల పూర్వ విద్యార్థి సింగిరెడ్డి సందీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ఇక్కడికి వచ్చిన ముఖ్య అతిథులకు గ్రామస్తులకు అందరికీ అతను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ,ప్రస్తుత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు అశేష జనావళి తరలిరావాలి : యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదల రాము





**తిమ్మాజీపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేసేందుకు అశేష జనావళి తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదెల రాము పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి లక్షలాది ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని అన్ని వర్గాలకు సుపరి చితుడుగా ఉన్న డాక్టర్ మల్లురవి విజయం ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. గతంలో ఎంపీగా ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసి గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణగా నిలిచారని మల్లు రవి విజయం పార్లమెంటు ప్రజల విజయమని అన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు మండల అధ్యక్షులు వరుణ్ కుమార్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సహదేవ్ నాయకులు సచిన్ శంకర్ రవి శంకర్ తదితరులు వున్నారు.

## మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్టేనని అన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 25 వేల మెజార్టీతో గెలిపించారని, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. గతంలో మల్లు రవి రెండుసార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా సీనియర్ నేతగా తనకున్న అనుభవంతో పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి పరుస్తారని అన్నారు. గతంలో ఐపీఎస్ ఆఫీసర్‌గా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో గౌరవం ఉండేదని, కానీ అప్పుడు కెసిఆర్ కు వ్యతిరేకంగా నాడు ప్రశ్నించి, నేడు బహుజనులను మోసం చేసి నేడు దొరల గడిలో దూరాడని ఆయన విమర్శించారు. బిజెపి పార్టీ విషయం కొస్తే తండ్రి ఏమో టిఆర్ఎస్ రాజీనామా చేయకుండానే, కొడుకు బిజెపి నుండి పోటీ చేస్తున్నాడని, ఇదేమి కర్మ రా నాయనా అని, నియోజకవర్గం ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మల్లు రవి ని గెలిపించవలసిందిగా నియోజకవర్గ ప్రజల్ని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి పారకొండ వెంకటేష్, కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జి హంస వర్మ, పార్లమెంటు ఎస్సీ సెల్ ఇన్చార్జి పోలే భాస్కర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం : మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల, మేజర్ న్యూస్:** అట్టడుగు వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మేనిఫెస్టోలో కనబరిచిన ప్రతి హామీని పక్కగా అమలుపరిచి దేశాన్ని ప్రగతి ప్రథంలో తీసుకెళ్తుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. సోమవారం లింగాలలో మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా దేశ వ్యాప్తంగా అమలు చేయడానికి చేపట్టిన ఐదు న్యాయాల పత్రం, తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి ఇచ్చిన హామీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటిపి నమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సంక్షేమ పాలనలో అభివృద్ధి ,సంక్షేమ పథకాల ఫలాలు నిరుపేదలకు అందుతాయని అన్నారు. అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి ,దేశ పురోభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఎంపీగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారిగా పనిచేసిన అనుభవం, అందరికీ సుపరిచితుడైన, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటువేసి గెలిపిస్తేనే నల్లమల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కొండమోని సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించిన సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డి. ఎస్ చౌహాన్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సోమవారం పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్ చౌహాన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న వరి కొనుగోలు కేంద్రాల పనితీరును, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ మరియు వ్యవసాయ అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉండాలని రైతులు తెచ్చే ధాన్యము వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటు లో ఉంచాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని రైతులకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఐడిఓసి కార్యాలయం ఎన్ఐసి హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావు, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలి : జడ్పిటిసి డాక్టర్ అనురాధ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం చెదురుబావి తండ గ్రామానికి చెందిన బుజ్జి పురుగుల మందు తాగిన విషయం తెలుసుకున్న సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జడ్పిటిసి ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ సోమవారం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు.

## సొంతగూటికి చేరుకున్న ధన్వాడ మండల జడ్పీటీసీ విమల అంజి యాదవ్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన ధన్వాడ మండల జడ్పిటిసి విమల అంజి యాదవ్

## గురుకుల పాఠశాలకు 12 మంది విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్ననూరు యుపిఎస్ పాఠశాల 12 విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు గ్రామానికి చెందిన యుపిఎస్ పాఠశాల విద్యార్థులు ఐదో తరగతి చదివేందుకు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ తో పాటు పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## సీఎం సభను విజయవంతం చేద్దాం - కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజినేపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు వాల్మీకి నేత మండ్ల దేవన్న నాయుడు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎలక్షన్ లలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని కాంగ్రెస్ అధిష్టానం నియమించిందని, మంగళవారం నామినేషన్ వేయడం జరుగుతుందని, ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో సాయంకాలం 3 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని 4వ వార్డు, బాలనగర్ లలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి విద్యావంతులు గెలిస్తే పార్లమెంటులో రైతుల కోసం, పేద విద్యార్థులు అత్యున్నత స్థాయిలో చదువుకొనుటకు, కుంటుపడిన వైద్యాన్ని వైద్య రంగాన్ని మెరుగుపరచుటకు, తెలంగాణకు రావాల్సిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరుటకు మేధావి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పని చేస్తాడని కావున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ,ఓటర్లను కోరారు. పలుస రమేష్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం వరం జ్యోతి, నీల స్వామి, కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్,యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలరాజు, స్టార్ రహీం, సదుర్ల రమేష్, పోతులపల్లి వెంకటేష్, జోయబ్, డి దానేలు, సునీల్ వాల్మీకి, నందిమల్ల రవి, గోర్ల చంద్రయ్య, ఇంతియాజ్, తోటశ్రీను, సూగురు నరేందర్‌లు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పార్లమెంటు ఎలక్షన్ లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి మంగళవారం నాడు నామినేషన్ వేయడం జరుగుతుంది. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు అని శ్రీరంగాపురం కాంగ్రెస్ ముఖ్య నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల అధ్యక్షుడు రాములు యాదవ్ ప్రకటనలో తెలిపారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో మధ్యాహ్నం 3:00 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి కొరారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్.ఎస్.పి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**రేవల్లి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రేవల్లి మండల కేంద్రం, బండరాయి పాకుల గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లను అడగడం జరిగింది. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి మాట్లాడుతూ ఇప్పుడు జరగబోయే ఎన్నికలు దేశాన్ని నడిపే ఎన్నికలు, దేశం నడపడం అంటే రాష్ట్ర భవిష్యత్తు చూసే ఎన్నికలు, సర్పంచ్, ఎంపిటిసి, శాసనసభ ఎన్నికల కంటే విదేశాల్లో అత్యున్నత స్థాయిలో జరిగేటువంటి విధానమైన వంటి పార్లమెంట్లో జరుగుతాయి, కాబట్టి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి విద్యావంతులు గెలిస్తే, పార్లమెంట్ లో రైతుల కోసం, పేద విద్యార్థుల అత్యున్నత స్థాయిలో చదువుకొనుటకు, కొంటుపడిన వైద్యాన్ని, వైద్య రంగాన్ని మెరుగుపరచుటకు తెలంగాణకు రావలసిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల చేరుటకు మేధావి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ఆ రెండు పార్టీలు ఒకటే, ఆ పార్టీలకు ఓటు వేస్తే మన గుంత మనమే తోడుకున్నట్టు అవుతుందని, దేశంలో బిజెపి పార్టీ భయంకరమైనది ఓటు ఎవరు కూడా వేయకూడదు అని, ఆ రెండు పార్టీలను బొంద పెట్టడానికి జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో ఓట్లు వేసి నన్ను ఢిల్లీకి పంపించారంటే, ఢిల్లీ నుంచి రావాల్సిన మన రాష్ట్రానికి అన్ని పథకాలను తీసుకొస్తానని ఆయన శపథం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, జడ్పిటిసి భీమయ్య, మండల సీనియర్ నాయకుడు శివరాం రెడ్డి, దొడ్ల రాములు, లక్ష్మణ్, వెంకటయ్య, శ్రీరాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్రమోడీతో దేశం మరింత అభివృద్ధి - బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మరోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే మన దేశం సురక్షితంగా ఉండి మరింత అభివృద్ధి చెందుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో వనపర్తి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గజమాలతో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము సత్కరించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రూ.6వేలు ఇచ్చారని, చేతి వృత్తులు చేసుకునే వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా రూ.3లక్షల వరకు చేయూతనందిస్తున్నారన్నారు. మోడీ చొరవతో ప్రపంచంలోనే మన దేశం డిజిటలైజేషన్లో ముందుందని, రానున్న రోజుల్లో అనేక రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపనున్నారని అన్నారు. బిజెపి పట్ల ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు. సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. కరోనాకాలంలో ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ దేనని అన్నారు. దేశవ్యాప్తంగా 400లకు పైగా ఎంపీలు గెలిచే స్థానాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం 2లక్షలకు పైగా మెజారిటీతో గెలుపు ఉండబోతుందని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. వనపర్తి ఇన్చార్జ్ ,రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,మారుతి, కౌన్సిలర్ రాములు అలివేలమ్మ, బండారు కుమారస్వామి, చిత్తారి ప్రభాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, వనపర్తి బీజేవైఎం ఎద్దుల రాజు, బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అరుణమ్మ సమక్షంలో ధన్వాడ జడ్పిటిసి విమల అంజి యాదవ్ బిజెపిలో చేరిక



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో పాలమూరు లోక్ సభ అభ్యర్థి అఖిలభారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ సమక్షంలో, గతంలో ధన్వాడ జెడ్పిటిసి గా బిజెపి తరఫున ఎన్నికైన బిఆర్ఎస్ లో చేరిన శ్రీమతి విమల అంజి యాదవ్ తమ అనుచరులతో కలిసి సోమవారం భారతీయ జనతాపార్టీలో చేరారు వారిని పార్టీలోకి అరుణమ్మ గారు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీమతి విమల, అంజి యాదవ్ ఢిల్లీలో మోడీ నాయకత్వంలోని భాజాప ప్రభుత్వం మళ్లీ వస్తేనే మనకు ఉనికి మిగులుతుందని ప్రపంచంలోనే పెద్ద దేశంగా ఆవిర్భవించబోతున్న ప్రసాద తరుణంలో మోడీ మరోసారి పూర్తి కోరికతో ఉన్న మమ్మల్ని పార్టీలోకి ఆహ్వానించి ఆదరించబోతున్న అరుణమ్మ మరియు జిల్లా రాష్ట్ర పదాధికారులకు ధన్యవాదాలుతెలుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన చేరిక కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరావ్ నామాజి గారు కొత్త కాపు రతంగ్ పాండు రెడ్డి సీనియర్ నాయకులు పి రామచంద్రయ్య సుంకు ఉమేష్ గారు గోవర్ధన్ గౌడ్ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ జీకే నర్సింహులు యాదవ్ సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరొక్కసారి మోదీ కోసం జిల్లాలోని పార్టీ కార్యకర్తలు ఈ 21 రోజులు పూర్తి సమయాన్ని ఇచ్చి పార్టీకి పునాదులను బలపరచాల్సిందిగా జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలను కోరినారు. అరుణ్ అమ్మ మాట్లాడుతూ, రోజురోజుకు పాలమూరులో కమలం వికసించే రోజు కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఈ ఉత్సవాన్ని విజయం చేరేవరకు కొనసాగించాలని కార్యకర్తలను కోరారు.

## జాంప్లా తాండ 150 మంది బి ఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం జాంప్ల తాండ కు చెందిన దాదాపు 15 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందర్నీ కలుపుకొని పోయే పార్టీ అని కన్నతల్లి లాంటిదని ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలైన గిరిజనల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేయాలని అందరూ ఒకే తాటిపై ఉంటే అభివృద్ధి తో పనులు ముందుకు సాగుతాయి అన్నారు బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాట్లు భూములు కోల్పోతున్న రైతుల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని ఎవరికి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు బుద్ధారం శివారు తాండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న గుర్తించి వెంటనే పరిష్కరించుకుందామని తెలిపారు పదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో కేవలం హామీలు ఇచ్చారు తప్ప ఎక్కడ అమలు చేయలేదని కమిషన్ వచ్చే పనులపై దృష్టి సారించాలి తప్ప గ్రామాల సమస్యలను గాలికి వదిలేసారని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శివారెడ్డి బుద్ధారంమాజీ సర్పంచ్ జంప్లా నాయక్ చంద్రయ్య పెంటారావు కోటీశ్వర్ రెడ్డి కోదండన్ శంకర్ నాయక్ నరేందర్ గౌడ్ మధుకర్ హన్మియా నాయక్ రవీందర్ తదితరులున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీ లోని అంబేద్కర్ కాలనీలో జరిగిన ఓ వివాహ వేడుకలలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. అంబేద్కర్ కాలంలో చంద్రశేఖర్ మౌనిక దంపతులు ఒకటి అవడంతో వారిని ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేకంగా ఆశీర్వదించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలంలోని ఉన్న కొంతమంది టిఆర్ఎస్ నాయకులు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయ్ తో పాటు దంపతులను ఆశీర్వదించడం జరిగింది. సోమవారం రోజు ఈ వేడుకలతో పాటు పలు వివాహ వేడుకలలో పాల్గొని వారి నూతన దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అనిల్ మునిస్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బండారు మహోత్సవంలో పాల్గొన్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో కురువ సామాజిక వర్గానికి చెందిన ఆదికొండ గోత్రం వాళ్లు నిర్వహించిన పసుపు బండారు మహోత్సవంలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన భీమ లింగేశ్వర గుడిలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ లీడర్ బండ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కుల పెద్దలు కురువ తిప్పన్న, పెద్ద కిష్టన్నలు ఆయనకు పసుపు అంటించి శాలువాపూరమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాకీర్, రాజారెడ్డి, ఉపసర్పంచ్ సవరన్న, రంగేశ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటికుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తా టికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ వీరేష్,నాయకులు మధుసూదన్ గౌడ్, సోమన్న,భాస్కర్, ప్రకాశ్,రవి కుమార్, నారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు...రానున్న పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థి గెలుపుతో పాటు, గద్వాల ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, షేక్షవాలీ, శ్రీనివాస్ గౌడ్, రాము,జంగం శేఖరయ్య ఉన్నారు.

## లింగంపల్లి పాఠశాలకు పూర్వవిద్యార్థులు బేంచీల వితరణ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధి లోని లింగం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం అందించాలని సదుద్దేశ్యంతో 40వేల రూపాయల విలువైన బేంచీలను తయారు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుల బృందం ఆద్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులు మహిళా అధ్యక్షురాలు లక్ష్మమ్మ పూర్వ విద్యార్థులు సుధాకర్ వజీర్ రాఘవేందర్ సద్గుణ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో పదవి కోసం ప్యాకేజీ ఇచ్చి పదవులు అనుభవించిన మీరు

# డీకే అరుణని విమర్శించే స్థాయి మీదికాదు

- బీసీల ముసుగులో కాంగ్రెస్ నాయకులను తన్నడం
- జడ్పీ చైర్మన్‌గా ఉండి గత ప్రభుత్వంలో కురువ యాదవులకు ఏం చేశారు
- కురువ, యాదవులు డీడీలు కట్టి మీ చుట్టూ తిరుగుతున్నప్పుడు గుర్తుకు రాలేదా బహుజనులు
- జడ్పీ చైర్మన్ ఉండి ఏ ఒక్క పాఠశాల కాంపౌండ్ వాల్ కట్టించారా



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు బలగేర శివారెడ్డి మాట్లాడుతూ గద్వాలకు మీరు ఏమి అభివృద్ధి చేశారని డీకే అరుణ గురించి మాట్లాడుతున్నారు. డీకే అరుణ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు డికె అరుణ గురుంచి గద్వాల ప్రజలకు తెలుసు. బిఆర్ఎస్ పార్టీలో పదవి కోసం ప్యాకేజీ ఇచ్చి పదవులు అనుభవించిన మీరు డీకే అరుణ నివిమర్శించే స్థాయి మీదికాదు.బీసీల ముసుగులో కాంగ్రెస్ నాయకులను తన్నడం జడ్పీ చైర్మన్‌గా ఉండి గత ప్రభుత్వంలో కురువ యాదవులకు ఏం చేశారు. కురువ, యాదవులు డీడీలు కట్టి మీ చుట్టూ తిరుగుతున్నప్పుడు గుర్తుకు రాలేదా బహుజనులు. బిఆర్ఎస్ అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి మానపాడు మండలంలో 150 ఎకరాలు బహుజనుల భూములను ఒత్తిడి చేసి తీసుకుంటుంటే ఎక్కడ కూడా బహుజనుల తరఫున మాట్లాడలేదు. నీవు జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు అల్లంపూర్ ఆలయ కమిటీ చైర్మన్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ పదవులు అగ్రకులాల వారికి ఇచ్చినప్పుడు బహుజనులు కనపడలేదా అని అన్నారు. జడ్పీ చైర్మన్ ఉండి ఏ ఒక్క పాఠశాల కాంపౌండ్ వాల్ కట్టించారా తొలి దశ తెలంగాణ ఉద్యమంలో డికె. సత్యా రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడితే తెలంగాణ పార్టీ నమ్మిన సిద్ధాంతం కోసం తండ్రి కి వ్యతిరేకంగా పని చేసిన డికె. భరత సింహ రెడ్డి ప్యాకేజీలతో పదవులు తెచ్చుకున్న మీరా డీకే బంగ్లా ను విమర్శించేది. మీ నాయకురాలు నిజంగా ఒక నీతి గల రాజకీయాలు చేయాలనుకుంటే మొదట జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా మారండి. అప్పుడు మీరు మాట్లాడుదురు. బోయ వాల్మీకులను మోసం చేసింది జడ్పీ చైర్మన్ సరిత. బిఆర్ఎస్ పార్టీ నుండి ప్యాకేజీలు ఇచ్చి జడ్పీ చైర్మన్ అయిన సరిత ఆ పార్టీకి రాజీనామా చేసి ఉంటే ఇంకో బీసీ బిడ్డ బోయ వాల్మీకులకు పదవి వచ్చేది. మా డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో ఎంఎల్ఏ గా ఓడిన తరువాతనే బీజేపీ పార్టీలోకి వెళ్ళింది,మీ నాయకురాలిలా ఒక పార్టీలో గెలిచి పదవీ అనుభవిస్తూ ఇంకో పార్టీలో టికెట్ తెచ్చుకొని రాజకీయాలు చెయ్యలేదు అని గుర్తుంచుకోండి. నీతి గల రాజకీయాలు చేసే అలవాటు డీకే అరుణ ది,అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఫైర్ బ్రాండ్ అయ్యింది, ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎవ్వడు వేలెత్తి చూపే ధైర్యం కూడా చెయ్యలేరు అన్నది వాస్తవం, మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడగండి అరుణ అంటే ఏంటో చెప్తడు. అంతే కాని ప్రతి సారి డీకే అరుణ గురించి మాట్లాడితే ఊరుకునే సమస్య లేదు. ప్యాకేజీలు ఇచ్చి పదవులు తెచ్చుకుని అనుభవిస్తారూ కానీ, డికె. అరుణ ప్రజలు ఇచ్చిన తీర్పు తో అభివృద్ధి చేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు దాసు, మండల అధ్యక్షుడు నాగప్ప, బాలేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ,ఓంకార్ తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆంజనేయం స్వామి దేవాలయంలో, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట, నవగ్రహాలు ప్రతిష్ట మహోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట, నవగ్రహాలు, ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు బొడ్రాయి ప్రతిష్టలు సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి గ్రామలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామ, అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పం జరిగింది. గ్రామంలోని రైతులకు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలి. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడాలి హిందువునని గర్వించు హిందువుగా జీవించు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మండలం పార్టీ అధ్యక్షులు డి.ఆర్ విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి ఆనంద్ రెడ్డి, గ్రామ పెద్దలు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఎర్త్ డే ‘ జరిపిన -సన్ షైన్ స్కూల్









**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని స్థానిక సన్ షైన్ స్కూలు నందు, సోమవారం ‘ఇంటర్నేషనల్ ఎర్త్ డే’ పురస్కరించుకుని, ఉదయం 8.30ని.లకు చౌక్ సెంటర్ నుండి చిట్టెం నర్సిరెడ్డి సర్కిల్ వరకు విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం ర్యాలీని నిర్వహంచారు. ‘ సేవ్ ఏర్త్ -సేవ్ లైఫ్’ అనే నినాదంతో స్కూల్ విద్యార్థులందరూ నినాదిస్తూ ర్యాలీ చేశారు. భూమిని ఏం చేసినా అది ఎప్పుడూ మానవుల మంచినే కోరుకుంటుంది. పర్యావరణాన్ని నాశనం చేసినా మనం కడుపు నిండా తినేందుకు మనకు అన్నం పెడుతుంది పుడమి అలాంటి పుడమిని స్వార్థ ప్రయోజనాల కోసం మనుషులు నాశనం చేస్తున్నారు. దీంతో పర్యావరణంలో మార్పులు వస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా ఎర్త్ డే జరుపుకొంటారు. ఇదే రోజును అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే అని కూడా పిలుస్తారు.ఈ భూమిపై ఉన్న సమస్త జీవరాశుల మనుగడకు మనవంతు కృషి చేద్దాం, రేపటి తరం కోసం కాపాడుకుందాం. ఈ సృష్టిలో అద్భుతమైన పుడమిని కాపాడుకుందాం.భూ మాత ఎల్లప్పుడూ మనకు జీవితంలో అన్ని సౌకర్యాలు, అవసరాలను అందిస్తుంది. ఇది ప్రతి ఒక్కరినీ తల్లిలా చూస్తుంది. మనం కూడా భూమిని రక్షించాలి, సాధ్యమైనంత జాగ్రత్తగా చూసుకోవాలి.కాలుష్యాన్ని నియంత్రించి, చెట్లను నాటడం ద్వారా భూమిని రక్షించుకుందామని ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరు చేయాలి. భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా భూ తల్లికి మన కృతజ్ఞతలు తెలియజేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు, ట్రైనీ కలెక్టర్ ,జిల్లా ఎస్పి, డీఈవో, ఆర్డిఓ, ఆర్టీవో అధికారులకు, విద్యార్థులచే ఇండోర్ మొక్కలను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులతో పాటు, సన్ షైన్ పాఠశాల సంబంధించిన టీచర్లు, ప్రిన్సిపాల్ సాధన, కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో సోమవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో కలిసి మేడే పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల్లో మేడే కార్యక్రమం విజయవంతం చేయాలని, ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులుప్రజలుపాల్గొని యూనియన్ జెండాలను ఎగురవేయాలని వారు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కార్మికులకు ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలవలంబిస్తున్న బిజెపిని ఓడించి ,దేశాన్ని రాజ్యాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాలని కోరారు కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వి లక్ష్మణ్, పెంటయ్య, కేశవులు, కృష్ణయ్య, ఖదీర్ పాషా, మేస్త్రి లక్ష్మయ్య, శ్రామిక మహిళా నాయకురాలు చెన్నమ్మ, ఆటోయూనియన్నాయకులుశివన్న పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి
### - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు



**మిడ్జిల్ మేజర్న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే సమావేశానికి నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు పాండు ఎంపీపీ సుదర్శన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆయా నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు నాయకులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ దరిత్రి దినోత్సవం జరుపుకుంటారు. తరువాతి తరాల కోసం భూమిని కాపాడేందుకు అందుకోసం చేయవలసిన పనులపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ను ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకుంటారు. సాంకేతికత పెరుగుతున్న కొద్ది భూమికి అనేక సవాలు ఎదురవుతున్నాయి. వాతావరణ కాలుష్యం భూమి కాలుష్యం గ్లోబల్ మొదలగు వాటి వల్ల భూమి నాశనం అవుతుంది. భూమి కాలుష్యం పెరిగితే భూమిమీద మనిషి మనుగడ కష్టంగా మారుతుంది. అందుకే మనల్ని మోసే ధరిత్రిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అప్పంపల్లి లో నేల తల్లిని కాపాడుకుంటామని, అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రతిజ్ఞ చేశారు.

## గురుకుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గూడ్ షెఫర్డ్ పాఠశాల విద్యార్థులు

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు గురుకుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 8 సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. 2024 -2025 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలకు ఐదవ తరగతి ప్రవేశానికి ఎంపికైనారు. ఈ సందర్భంగా చదువు పేదరికానికి అడ్డు కాదని, తగిన ప్రోత్సాహం ఉంటే విజేతలుగా నిలుస్తారనేదానికి గురుకుల ప్రవేశ ఫలితాలే నిదర్శనమని, గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు దీమ వ్యక్తం చేశారు. గురుకుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, విద్యార్థిని, విద్యార్థులు ,సంకల్ప్ ,రాజు, ప్రణీత్ కుమార్, ధనుష్ కుమార్, సాయి ప్రియ, జెస్సి, శ్రీ వర్షిని, పవిత్ర.

## వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన కృష్ణయ్య గౌడ్-వనజమ్మ దంపతుల కుమారుడు రమేష్ గౌడ్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టన్న, పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, తుమ్మల శేఖర్ రెడ్డి, గాండ్ల శ్రీకాంత్, కేబిఆర్ గౌడ్, జాంగిర్ కురువ రవి, రాజోలి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అభా హెల్త్ కార్డ్స్ ఎన్సిడి పోర్టల్‌లో త్వరగా లింక్ చేయాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్‌లను కార్డులను ఎన్సిడి పోర్టల్ లో త్వరగా లింక్ చేయాలని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు, ఆక్టివ్ సూపర్వైజర్ లకు డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో అన్ని ప్రోగ్రామ్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో ఉన్న పాపులేషన్, ముఖ్యంగా బీపీ షుగర్ ఉన్న పేషెంట్లకు ఎన్సిడి హెూటల్ లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులను లింక్ చేయాలని, ఈ కార్యక్రమం ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పి సిబ్బంది త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఆయుష్మాన్ హెల్త్ అకౌంట్ కార్డు నేరుగా డెమోగ్రఫీ ద్వారా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ మక్బూద్, ఏఎస్ఓ తిరుమలేశ్ రెడ్డి, డిడిఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్న్యూస్:** రోడ్డు ప్రమాదాలలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 2,00,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసారు. ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ 2020సంవత్సరం డిసెంబర్ నెల లో, రాజోలి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ గౌడ్ 2021 సంవత్సరం జనవరి నెలలో రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద ఒక్కొక్క కుటుంబానికి 1,00,000/- (ఒక లక్ష) రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ.ఓసతీష్, సూపరింటెండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ రాజశేఖర్ భార్య జానకమ్మ, కానిస్టేబుల్ శంకర్ గౌడ్ తల్లి తండ్రులు మునేశ్వరమ్మ, వెంకటన్న గౌడ్ లు పాల్గొన్నారు.

## పరీక్ష ఫలితాల దృష్ట్యా విద్యార్థులు ఒత్తిడిలకు లోను కావద్దు డిఎంహెచ్ఓ - డాక్టర్ శశికళ



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ మాట్లాడుతూ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యార్థినిలకు తెలుపు నది ఏమనగా 24వ తేదీ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలుబడుతున్న దృష్ట్యా విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే అభద్రత భావాలకి లోను కావద్దని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు ఒకవేళ ఫెయిల్ అయితే పట్టుదలతో చదివి సప్లమెంటరీ పరీక్ష నందు పాస్ కావాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు ఒకవేళ మానసిక సమస్యలు ఉంటే టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ (14416) కాల్ కు ఫోన్ చేయాలని వీరు 24 గంటల సదుపాయం కలదని సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు. అటువంటి వారికి వైద్యులు ఉచితంగా కౌన్సిలింగ్ ఇస్తారని చెప్పారు, ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అవసరమని గుర్తిస్తే కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య విభాగాన్ని సమరించాలని డిఎంహెచ్ఓ మేడం ప్రోగ్రాం ఆఫీసర్ సార్ డాక్టర్ జి రాజు తెలియచేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు మరియు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ మక్బూద్లు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి - ఆల్‌ట్రేడ్ యూనియన్‌ల పిలుపు




**పాలమూరు మేజర్ న్యూస్ :** బిజెపి ప్రభుత్వాలు ఓడించి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆల్ ట్రేడ్ యూనియన్ల సమావేశంలో ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, ఏఐటిసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలనన్నారు. బిజెపి పాలనలో దేశ సంపద కొందరికే పరిమితమైందని, దేశాన్ని అప్పుల ఊబిలో బిజెపి నెట్టిందని విమర్శించారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం లేదని, భయభ్రాంతులతో బతికే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.పదేళ్ల మోడీ కాలంలో మేధావులకు ,కవులు కళాకారులకు స్వేచ్ఛ ప్రజాస్వామ్యం లేదని, కార్మికుల పోరాడే శక్తిని హరించారని. ప్రజా ఉద్యమాలు కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపార ని, కార్పొరేట్ మతోన్మాద విధానాలతో దేశాన్ని భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిగంటలు పెంచి,కార్మిక చట్టాలను మార్చికార్మిక తిరోగమన విధానాలను చేపట్టిన బిజెపి అభ్యర్థి డీ.కే అరుణను ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు చంద్రకాంత్, గణేష్, బాలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దు
### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అచ్యుతాపురం గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ గ్రామాలలో సిసి రహదారులు, డ్రైనేజీ నిర్మాణం స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, నర్సరీల నిర్వహణ, హరితహారం కింద మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం, వీధులలో ఎల్ఈడి లైట్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, గ్రామపంచాయతీ ద్వారా చెత్త సేకరణ , సెగ్రిగేషన్ చేయడం, ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల ఉపాధి కల్పన, రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాల నిర్మాణం, కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, చెత్త సేకరణకు వాహనాల ఏర్పాటు కార్మికులకు జీతాలు చివరికి గ్రామ సర్పంచుల జీతాలు కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేంద్రానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు బ్రోకర్ గిరి చేసుకుంటూ కేంద్రం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలుకై రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు పంపిస్తే వారిని తమ సొంత పథకాలుగా చెప్పుకుంటూ దారి మళ్లించి రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా నిలబడి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పసుపుల సుదర్శన్, బూత్ కమిటీ అధ్యక్షుడు గాంధీ, విజయ్, గణేష్, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 ఏప్రిల్ 2024

## ఘనంగా లెనిన్ జయంతి




**పాలమూరు మేజర్‌న్యూస్:** సిపిఐ ఎం నాయకులు కురుమూర్తి కడియాల మోహన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డిప్యూటీ పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో లెనిన్ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచంలో మొదటిసారిగా 1917 రష్యాలో కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించి కార్మిక కర్షక ఐక్యతతో సుదీర్ఘంగా ప్రజారాజ్యం స్థాపించిన గొప్ప నాయకుడు లెనిన్ అని, అమెరికా సామ్రాజ్యానికి ఎదురు నిలిచి ప్రపంచంలో శాంతి స్థాపనకు విశేష కృషి చేశారని కొనియాడారు. సోషలిజమే ప్రత్యామ్నాయమని నిరూపించిన నికార్సైన మనిషి త్యాగధనుడు విప్లవ వీరుడు అంతర్జాతీయ వాది లేని ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాస్వామ్య ప్రమాధకారి బిజెపిని గద్దదింపాలని, ఇండియా కూటమికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ జహంగీర్ మేస్త్రి ఫాతిమా, బాబా ఇంతియాజ్, హుస్సేన్, వెంకటేష్, సాదిక్ గౌస్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పంచలింగాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న నీలవేణి, అర్షిత విద్యార్థులు ఐదవ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఎంపికై మక్తల్ లోని సంగంబండ గురుకుల పాఠశాలలో సీటు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భీమ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భీమ్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమిత్ర, పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ ప్రహ్లాద్, రాజు,జంగయ్య గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ దరిత్రి దినోత్సవం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3, 4 పోగ్రాం ఆఫీసర్స్, వాలంటీర్స్ ఆధ్వర్యములో ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం యొక్క థీమ్ “ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్” అనేది సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని అంతం చేయడం, దాని ప్రత్యామ్నాయాల కోసం అన్వేషణ దృష్టి పెట్టడం, ప్లాస్టిక్, వ్యర్థపదార్థాలను తొలగించి కళాశాలను పరిశుభ్రపరిచారు. కళుశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూమి మీద మానవులే కాదు లక్షలాది జంతువులు, మొక్కలకు నిలయం.. కానీ మానవులు తమ అవసరాలను తీర్చుకోవడానికి భూమికి అనేక రకాల హాని కలిగిస్తున్నారన్నారు. దీని వలన వరదలు, కాలుష్యం, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు కనిపిస్తాయన్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పట్టించుకోక పోతే భవిష్యత్తులో మరింత ప్రమాదాలకు కారణం కావచ్చన్నారు. భూమి, ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపతినాయుడు, నాగభుషం, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, పవన్ కుమార్, శ్రీనివాస్, నరేష్ బాబు, పద్మ, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మగ్బుల్ అహ్మద్, శంకర్, రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఫిజులు మే 6లోగా చెల్లించండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యాయన కేంద్రంలో డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థిని విద్యార్థులు మే 6 లోగా ఫిజులు చెల్లించాలని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ, బికామ్ విద్యార్థులు పేపరకు రూ. 150/- చొప్పున చెల్లించాలన్నారు. బిఎస్సి, కంప్యూటర్ విద్యార్థులు పేపరుకు రూ 150/-, ప్రాక్టికల్ పరీక్షలకు అదనంగా రూ 150/- చెల్లించవల్సి ఉంటుందన్నారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు మే 26 నుండి జూన్ 1 వరకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:10 వరకు ఉంటాయని తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం 27న జిల్లా కేంద్రంలో బహిరంగ సభ



**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టి ఎఫ్ టీ యు కార్యాలయంలో సోమవారం సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే లక్ష్యంతో రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఎంబీసీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించుటకు నిర్ణయించామన్నారు. ఈ సభలో ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్ , ఆమెర్ అలీ ఖాన్, ప్రొఫెసర్ చింతకింది కాసిం, మౌలానా సాబెర్, మౌలానా మొహమ్మద్ అహ్మద్ నక్సబంది , రెవ డా,, ఐపి ఆశీర్వాదం, బిషప్ విల్సన్, దాసు రామ్ నాయక్, కాచం సత్యనారాయణ హాజరుకానున్నారని తెలిపారు.సభలో సబ్బండ వర్గాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాజ్యాంగ రక్షణ సమితి కన్వీనర్ వన్నాడ అంజన్న, కో కన్వీనర్లు ఎస్ఎం ఖలీల్ , విస్లావత్ రవి నాయక్, టి ఎఫ్ టి యూ అధ్యక్షులు విజయ్ ,గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం : బాలానగర్ మండల అధ్యక్షుడిగా లక్ష్మయ్య



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల అంబెడ్కర్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షులుగా పెద్దయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా వస్పూలా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అరేళ్ళ యాదయ్య, కోశాధికారిగా వంగూరి రాంచద్రయ్య, ఉపాధ్యక్షులుగా కుర్వ శ్రీను, జమీర్ పాషా, కళ్లెం మల్లేష్, ఆర్ కుమార్, నేరళ్లపల్లి యాదయ్య, కార్యదర్శులుగా కే విష్ణు వర్ధన్, కే యాదయ్య, జగన్, వి యాదయ్య, ప్రచార కార్యదర్శులుగా ప్రేమ్ కుమార్, నర్సిములు, ఆర్ కృష్ణ, సలహాదారులుగా జి యాదయ్య, గౌరవ అధ్యక్షులుగా చంద్రయ్య, ఏం వెంకటయ్య తదితర సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మహిళా అధ్యక్షురాలి గా యాదమ్మను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మాజీ వైస్ ఎంపీపీ చిన్నయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్ చిన్నయ్య తో పాటు చౌడూర్ గ్రామ బీఆరెస్ నాయకులు మహమూద్ అలీ,బీఆరెస్ కార్యకర్తలు వంద మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల అమలుపై తమకు పూర్తిగా నమ్మకం ఉంది అని ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం తమ ఓటును వేసి చౌడూర్ గ్రామం నుంచి అధిక మెజారిటీని అందిస్తామని అన్నారు.ఈ గ్రామ అభివృద్ధికి పాలు పంచుకొని ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని చిన్నయ్య తో పాటు చౌడూర్ గ్రామ నాయకులు మూకుమ్మడిగా తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య షబ్బీర్ అలీ గోపాల్ యాదవ్ దేపల్లి వెంకటేష్ శంకర్ నాయక్ అమరేష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మూడు విభాగాల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించిన ఎన్టీఆర్ కళాశాల



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నుండి ఐ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ప్రతి సంవత్సరం వివిధ విభాగాల్లో ప్రమాణాలు పాటిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందించే ఐఎస్ఓ సర్టిఫికెట్ లో భాగంగా సోమవారం కళాశాలలో నిర్వహించిన మూడు విభాగాలకు గాను గ్రీన్ ఆడిట్, ఎనర్జీ ఆడిట్, అడ్మినిస్ట్రేటివ్ ఆడిట్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ద్స్ అని పిలువబడే ఐ ఎస్ ఓ అనుగుణంగా ప్రమాణాలు పాటించినందున సక్రమంగా అదీకృత జాతీయ ప్రామాణిక సంస్థచే జారీ చేయబడ్డ ఐఎస్ఓ మూడు సర్టిఫికెట్స్ ను మేనేజింగ్ డైరెక్టర్ ఏ. శివయ్య (హెచ్ వై ఎం ఇంటర్నేషనల్) చేతుల మీదుగా ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ అందుకున్నారు. ప్రిన్సిపల్ స్పందిస్తూ, మా కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం సమిష్టిగా కృషి చేయడంతో వీటిని సాధించుకోగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్స్ ఆర్. లావణ్య, సురయ్య జబీన్, లైబ్రేరియన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపిద్దాం : డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** దేశంలో భారత రాజ్యాంగం భయానక పరిస్థితుల్లో ఉందని ,భారత రాజ్యాంగం రద్దు చేస్తే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీల బ్రతుకులు పూర్తిగా గందరగోళంఅవుతాయని, అనాగరిక పరిస్థితి ఏర్పడుతుందని, అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు. ప్రధాని మోదీ 400 సీట్లు మాకు ఇస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటూ బహిరంగంగా పిలుపునిస్తున్నారు .కావున భారత రాజ్యాంగ రక్షణ కోసం ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా దేశవ్యాప్తంగా ఏకం కావలసిన అవసరం ఉన్నదిఅన్నారు. ఈ పరిస్థితుల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో డాక్టర్ మందు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

## 64 మంది వృద్ధులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్య సేవలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిదిలోనీ దేశిటీక్యాల వృద్ధులకు సంచార వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ.. దేశిటిక్యాల వార్డులోని వృద్ధులకు నేడు వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని, ఈ క్యాంపులో 60 ఏళ్లకు పైబడిన 64 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో వృద్ధులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగిందినీ తెలిపారు. 64 మంది వృద్ధులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు వైద్య సిబ్బంది చంద్ర కళ,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఎస్.పి కార్యాలయానికి 06 ఫిర్యాదులు

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 06 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ గారు ఆదేశించారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఐదవ వార్డు వాస్య నాయక్ తాండకు చెందిన రాజునాయక్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం సాయంకాలం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను డాక్టర్ల ద్వారా తెలుకున్నారు.త్వరగా కోలుకోనుటకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు, రాజు నాయక్ కు మనోధైర్యాన్ని ఇచ్చారు. మాజీ మంత్రి వెంట టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి , టిఆర్ఎస్ పార్టీ పట్టణ యువత ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ కుమార్, ఎస్టీ సెల్ నాయకుడు బాబు నాయక్ తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోడీ పథకాలే అరుణమును గెలిపిస్తాయి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** లోకసభ ఎన్నికల్లో భాగంగా ధన్వాడ మండల కేంద్రంలో 224 బూత్ లో ఇంటి ఇంటి ప్రచారం ధన్వాడ ఆడపడుచు డీకే అరుణమ్మ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది రాష్ట్ర నాయకులు పంది రామచంద్రయ్య ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి యాదవ్ మంగళి వెంకటేష్ లక్ష్మణ్ గౌడ్, శేఖర్ సూరి బాలచందర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కుమ్మరి శ్రీనివాసులు నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రం లో కుమ్మరి శ్రీనివాసులు నూతన గృహప్రవేశం, వాస్తు పూజ, కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టన్న, తుమ్మల శేఖర్ రెడ్డి గాండ్ల శ్రీకాంత్, కేబీఆర్ గౌడ్, పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రాజోలి రామకృష్ణ, జాంగిర్, కురవ రవి, కుమ్మరి రాజు, కుమ్మరి నరసింహ ,బాలరాజ్, శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** కుమ్మరొనిపల్లి గ్రామంలోని బి ఆర్ ఎస్ పార్టీ వైఖరి మరియు విధానాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీకి 15 మంది పార్టీకి రాజీనామా చేసి డి సి సి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కేంద్రంలోని ఇండియా కూటమిని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా వారు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఈసీసీఈ డే ను నిర్వహించిన అంగన్వాడి కేంద్రం 3

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ అంగన్వాడీ కేంద్రంలో3 లో ఈ సీ సీ ఈ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగన్వాడి సూపర్వైజర్ బాలిస్వరి గ్రామ సెక్రెటరీ నందకిషోర్ ఆశ వర్కర్ జ్యోతి శ్రీరంగాపూర్ లో 5 అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న లబ్ధిదారులు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన శ్రీరంగాపూర్ 5 అంగన్వాడి కేంద్రాల ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులను పిల్లల అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది. పిల్లలను అంగన్వాడీలోనే చేర్పించాలి, ప్రైవేటు స్కూలుకు దీటుగా అంగన్వాడీలు పనిచేస్తున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్ బాలేశ్వరి తల్లిదండ్రులను కోరారు గ్రామ సెక్రెటరీ నందకిషోర్ పిల్లల అభివృద్ధి కార్డ్స్ పరిశీలించి వాటిలో ఉన్న అంశాలు పిల్లలతో తెలుసుకుని తల్లిదండ్రులకు వివరించి అభివృద్ధి కార్డ్స్ అందించారు సెంటర్లో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే జరిపారు అంగన్వాడీ టీచర్స్ పిల్లల ప్రోగ్రెస్ రిపోర్ట్ లను అందజేసి నర్సరీ ఎల్కేజీ పూర్తి చేసుకుని పై తరగతులకు చేరెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ పి మంజులరాణి శాంతాబాయి కైసర్ బేగం రాధ కవితఆయాలు నాగమ్మ లచ్చమ్మ పర్వీన్ బేగం పాల్గొన్నారు.

# అరుణమ్మ ప్రచారానికి అపూర్వస్పందన

- ఆగష్టు 15లోగా రుణమాఫీ చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? రేవంత్ ....
-కాంగ్రెస్ పార్టీ చెప్పిన గ్యారెంటీలు ఏ ఒక్కటి అమలు చేయలేదు...
-నేను చిట్టెం నర్సిరెడ్డి బిడ్డను డికే సత్యారెడ్డి కోడలిని రేవంత్ ని తాటాకు చప్పుళ్ళకు భయపడను...
- బీజేపీ పాలమూరు ఎంపి అభ్యర్థి డికే అరుణ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారంలో అరుణ కు అపూర్వ స్పందన లభిస్తోంది. సోమవారం నారాయణ పేట జిల్లా మరికల్ మండలం అప్పడంపల్లి, మద్వార్, పల్లెగడ్డ, దామర్ గిద్ద మండలం నర్సాపూర్, గ్రామాల్లో అరుణమ్మ రోడ్ షో లో పాల్గొని స్థానిక ప్రజలను కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు నారాయణపేట ఎన్నికల ప్రచారం లో భాగంగా బీజేపీ ఎంపి అభ్యర్థి డికే అరుణకు మరికల్ మండలంలోని పలు గ్రామాల్లో స్థానికులు, ముఖ్య కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా దామర గిద్ద మండలం నర్సాపూర్, మరికల్ మండలం అప్పడం పల్లి, , మాద్వార్, పల్లెగడ్డ లలో అరుణమ్మ మంగళ హారతులు ఇచ్చి, నుదుట తిలకం దిద్ది మావోటు మీకే అని భరోసాను ఇచ్చారు. దారి పొడవున పూల వర్షం కురిపిస్తూ నీరకజనాలు పలికారు. డికే అరుణ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి డికే అరుణ మాట్లాడుతు. తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుంది అని కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలలో ఏ ఒక్కటి అమలు కాలేదు 200 యూనిట్ల కరెంటు లేదు, మహిళలకు 2500 భృతి లేదు ,రుణమాఫీ లేదు, ఇప్పటికే రెండూ సార్లు మాటిచ్చి రేవంత్ మోసం చేసాడు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15లో గా 2 లక్షల రూపాయల రుణమాఫి ఇవ్వకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా..? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరినారు. ఇచ్చిన హామీలు ఆమలు చేసే వరకు కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదు, ఎందుకంటే ఈ దేశం లో ఓట్ల రాజకీయాలు చేసింది కాంగ్రెస్ పాలన చేతగాక పేదరికన్ని పెంచి పోశించింది. కాంగ్రెస్ రాముని గుడి వద్దు అన్న వారికీ కాంగ్రెస్ సపోర్ట్ చేస్తోంది. మన ఆరాధ్య దైవం రాముడికి గుడిలేక టెంట్ కింద ఉంటే పట్టించుకోలేదు అలాంటిది కాంగ్రెస్ కు హిందువులంతా ఏకమై సమాధానం చెప్పాలి. మన 500 ఏళ్ల హిందువుల కల నెరవేర్చి అయోధ్యలో రామ మందిరం కట్టించిన మోడీని మనం గెలిపించుకోవాలని హిందూ ధర్మం కోసం, గుడులను కాపాడుకోవడానికి మనం మోడీని మూడోసారి ప్రధాని గా చేయాలి ట్రిపుల్ తలాక్ రద్దు చేసినందుకు మోదిని గెలిపించుకోవాలి. సిఎఎ యాక్ట్ అమల్లోకి వచ్చినందుకు బిజెపికి ఓటేయ్యాలని నిరుపేదలకు రేషన్ బియ్యం మొదలుకొని కారోనా వాక్సిన్, ఎరువులపై భారీగా సబ్సిడీ, అంగన్వాడీలో పౌష్టిక ఆహారం ఇలా ఒకటేమిటే ఎన్నో ఇస్తున్నందుకు మోదీని మరో సారి ప్రధాని గా మనం చూడాలని ఈ ఓటు కాంగ్రెస్ పార్టీ ది కాదు.ఇది బీజేపీ ఓటు అంటూ మేము ఆనాడే చెప్పాము కాంగ్రెస్ మోసం చేస్తున్నది అని ప్రజలు అ మోసాలను తెలుసుకొని ఓట్లువేయాలి. ఇప్పుడిప్పుడే ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసి వస్తోంది మన గుళ్ళు, గోపురాలు భద్రంగా ఉండాలి అంటే అక్కడ మోదీ, ఇక్కడ మీ బిడ్డ అరుణమ్మ గెలిపించుకోవాలని ముస్లిం మైనారిటీల ను కాంగ్రెస్ తప్పుడు అపోహలతో బిజెపిని బద్నామ్ చేస్తోంది భారత్ భద్రంగా ఉండాలంటే బీజేపీ మరోసారి అధికారం లోకి రావాలి రాహుల్ గాంధీని కాంగ్రెస్ ను ప్రజలు తిరస్కరించాలని రేపు మన భవిష్యత్ భాగుండాలంటే బీజేపీ గెలిపించాలంటూ ప్రతి రంగంలోనూ అభివృద్ధి జరగాలంటే మోది గెలవాలి మోదీ ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు.మోదీ ఏ లక్ష్యంతో ముందుకు వేస్తుంటే మనమంతా అండగా నిలబడాల్సిన అవసరం ఎంతయినా ఉందంటూ, ఈ ప్రాంత బిడ్డ అరుణమ్మ కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోతున్నారు నన్ను తొక్కి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తారంట, ఒక సిఎం స్థాయిలో ఉండి చిల్లర మాటలు మాట్లాడుతుంటే.. చూస్తూ ఉరుకుంటారా అరుణమ్మ ను మీ ఆడబిడ్డ గా కడుపులో పెట్టుకొని గెలిపించండి ఒక ఆడబిడ్డను అని చూడకుండా తొక్కి గెలిపించాలి అంటున్నాడు మన పాలమూరు, నారాయణపేట బిడ్డలు ఆలోచించాలి. కాంగ్రెస్ కుసంస్కారానికి మీ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలే, నేను చిట్టెం నర్సిరెడ్డి బిడ్డను డికే సత్యారెడ్డి కోడలిని రేవంత్ ని తాటాకు చప్పుళ్ళకు భయపడను అన్నారు.పల్లెగడ్డ ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తానని, సుజనాపురం, నర్సాపూర్, మద్వార్, పల్లె జిద్దాలలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇప్పిస్తాను. అర్హులు అందరికి ఇళ్ళుకట్టిస్తాను, సాగు నీటి కొరత తీరుస్తాను అంటూ ప్రజలకు హామీలు ఇచ్చారు.


## సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల ఆర్థిక అంశాల పై అవగాహన కార్యక్రమాలు



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్,%ఖూా% ఆదేశాల మేరకు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ ఆద్వర్యంలో ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామం లో ప్రజలకు గ్రామ%శీ%లో ఉన్న శాంతి భద్రతల కు సంబంధించిన సమస్యల గురించి తెలుసుకోవడం తో పాటు ఆపద సమయంలో ఉపయోగించాల్సిన డయల్ -100, సైబర్ నేరాల గురించి, పోక్సో కేసుల నమోదు, పర్యవసనం, ట్రాఫిక్ నియమాలు, %చీణూా (Narcotic drugs and psychotropic Substances Act) గురించి కమ్యూనిటి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు వెంటనే డయల్ -100 కాల్ చేయలని, వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాలలో అక్కడకు చేరుకొని చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వాహనం ఉన్న ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దగ్గరలో ఉన్న వారు ఫస్ట్ రిస్పాన్స్ చికిత్స అందించాలని తెలిపారు. విత్ ఔట్ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే పరిణామాల గురించి, అలాగే %జజ% కెమెరాల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. మైనర్ బాలికలను మాయా మాటలతో వేధించడం ద్వారా చట్టపరంగా తీసుకుంటున్న చర్యలు తెలియజేశారు. నమోదు అయ్యే పోక్సో కేసులలో నేరం రుజువు అయితే నిందితులకు పడే శిక్షలు కఠినంగా ఉంటాయని కావున యువత చదువు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు కుకష్టపడాలి అని అన్నారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలనీ, సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించడం, %చీజాా ( చీఫ్అశీఖ్రీ జఎవతీ ఎతీఅఎవ =వజూశీతీఅస్త్ర జూశీత్శీఖ్రీ%) లో పిర్యాదు చెయ్యటం ద్వారా పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉందని అన్నారు. సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం) ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ గురించి వచ్చే వాటిని ఎవరు నమ్మవద్దు అని, బ్యాంకు వారు ఎప్పటికి కాల్ చేసి %శీజూ% నం లు అడుగరు అనే విషయాలు గ్రహించాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు ఆని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని తెలియజేసి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలకు సంభందించి పోస్టర్స్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమము లో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తా చాటిన మినీ గురుకులం పాఠశాల బాలికలు

- గురుకుల పాఠశాలలకూ ఏడు మంది బాలికలు ఎంపిక



**లింగాల ,మేజర్ న్యూస్:** కష్టపడి కాదు కష్టపడి చదివితే ఎంతటి పెద్ద లక్ష్యానైనా సులువుగా చేరుకోవచ్చునని నిరూపిస్తూ వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపికై మినీ గురుకులం పాఠశాల బాలికలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ సత్తా చాటుకున్నారు. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని మినీ గురుకులం లో చదువుకుంటున్న విద్యార్థినిలు గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశానికై పరీక్ష రాసి మెరుగైన రీతిలో రాణించి 7 మంది విద్యార్థినిలు గురుకుల ఎంపిక అయినట్టు ప్రధాన ఉపాధ్యాయురాలు శారద తెలిపారు. మనస్విని, ప్రియాంక ,తేజస్విని లు వెల్టూరు బీసీ వెల్ఫేర్ పాఠశాలకు ఎంపిక కాగా, పందు ,రాధిక, యశ్వని కల్వకుర్తి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ( గర్ల్స్) కు ఎంపికయ్యారు. అదేవిధంగా నిత్యశ్రీ కేటీ దొడ్డిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ కు ఎంపిక అయిందన్నారు. అందరికీ స్ఫూర్తిగా నిలుస్తూ విద్యార్థినీలు వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయినీలు భాగ్యలక్ష్మి, బాలీశ్వరమ్మ, వరలక్ష్మి ,నీలావతి, శ్యామల, సునీత తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తాము తరగతి గది యందు విద్యార్థినీలకు ఇచ్చిన శిక్షణ సద్వినియోగపరుచుకుంటూ మెలుకువలు నేర్చుకొని ప్రతిభ పరీక్షలో నెగ్గడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. మినీ గురుకులం పాఠశాలలో విద్యార్థినిల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పించిన సేవలను సద్వినియోగపరుచుకుంటూ వచ్చే విద్యా సంవత్సరంలో అధిక సంఖ్యలో విద్యార్థినులను చేర్పించాలని కోరారు.

## కళాకారుల ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తరపున గద్వాల నియోజకవర్గంలో ప్రచారానికి సంబంధించిన కళాకారుల వాహనాన్ని క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ మోబిన్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సతీష్, వంట భాస్కర్, మోబిన్, పవన్ యాదవ్, ఈశ్వర్, మన్యం, ప్రదీప్, కళాకారులు చరణ్ బృందం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మ గెలుపు పాలమూరు అభివృద్ధికి మలుపు

### - బిజెపి మీడియా కన్వీనర్ రాజా గౌడ్



**మక్తల్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ 8వ వార్డు కొత్త గార్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి తరపున పాలమూరు యం.పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీ.కే.అరుణను భారీ మెజారిటీతో గెలవాలని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధినీ ప్రజలకు వివరిస్తూ డి.కే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ప్రధాని మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పాలమూరు యం.పి అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత మాన అందరిపైన ఉందని ప్రస్తుతం గ్రామస్థాయిలో ఉన్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులేనని మరియు భారత్ రక్షణ రంగా వ్యవస్థ దృఢంగా ఉండటానికి ముఖ్య కారణం మోడీ ప్రభుత్వం అని గ్రామ ప్రజలకు ఇంటింట తిరిగి ప్రచారం చేశారు గత ప్రభుత్వాలు అరవై సంవత్సరాలు చేయలేని పనులు 370 ఆర్టికల్.రామమందిరం. త్రిబుల్ తలక్ వంటి కఠినమైన నిర్ణయాలను మోడీ ప్రభుత్వం కేవలం పది సంవత్సరాలలో చేసి అమలుపరిచిందని బిజెపి కార్యకర్తలు బిజెపి మీడియా కన్వీనర్ రాజా గౌడ్, గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ అంజి మహదేవ్ అంజప్ప రాజు చిన్న అంజి సంతోష్ శివ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిష్యత్తు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** వాణిజ్య శాస్త్ర విభాగం, పాలమూరు విశ్వవిద్యాలయంలో సోమవారం ఎం కం విద్యార్థుల కోసం " పరిశోధనా పద్ధతి మరియు ప్రాజెక్ట్ నివేదిక " అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యవక్తగా ఆచార్య. ప్రశాంతాత్మ విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థులు పరిశోదనపై 3 దృష్టిని కేంద్రీకరిస్తే వారు నిజజీవితంలో ఏవిదంగా వారి ఆలోచనా సరళి మరియు విశ్లేషణ శక్తి పెరగటంలో తోడ్పడుతుందో వివరించారు. విద్యార్థి దశనుంచే ఈ రకమైన వ్యక్తిత్వం పెంపోదించుకుంటే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, వానిజ్య రంగంలోని మార్పుల కనుగుణంగా నూతన అంషాలపై పరిశోదనలు ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగధిపతి డా. అనురాదారెడ్డి, రంగప్ప, సూరేష్, వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం పెద్ద మందడి మండల పరిధిలోని జగత్‌పల్లి, మణిగిల్ల గ్రామాల పరిధిలో ఉన్న 81, 82, 79, 80 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. బి.ఎల్వో వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగుల పేర్లు గుర్తించి మార్కింగ్ చేసిన వివరాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్‌లు, తాగునీరు, మరుగుదొడ్లు) ఉండాలని ఆదేశించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మణిగిల్ల గ్రామ శివారు లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్రం ఇంచార్జి కి సూచించారు. రైతులకు ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలని సూచించారు. కొనుగోలు అనంతరం 24 గంటల్లో ట్యాబు ఎంట్రీ చేసి సకాలంలో రైతులకు నగదు అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను, ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, వైద్యధికారి సాయి ప్రసాద్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది : కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి




**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేతృత్వంలో చిన్నపొర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు యం.పి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ...10 ఏండ్ల బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీల నిర్లక్ష్యం నీడలో పాలమూరు ప్రాంతం మగ్గిపోయిందని ఏనాడు బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీల నాయకులు గెలిచి ప్రజల అభివృద్ధి కోసం పనిచేయలేదని కేవలం భూకబ్జాలు, దోపిడీ,అ వినీతి, అక్రమాలే చేశారని అన్నారు.ఇప్పుడు కూడా బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీల ద్వంద వైఖరి ఒక్కటేనని విమర్శించారు.బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీలు పాలమూరు ప్రాంతాన్ని 10 ఏండ్లు అవివేకతతో రౌడీయిజం చేస్తూ లిక్కర్,కల్తీకల్లు ఏరులై పారించి పాలమూరు ప్రగతిని బొందపెట్టిన ఘన చరిత్ర బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీలకే దక్కిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుండి నేటి వరకు పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను రూపొందించి సాగునీరు అందించి సాగుబడిని పెంచి రైతులను రారాజు ను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చల్లా తెలిపారు.పాలమూరు జిల్లా అభివృద్ధిని చేసే చిత్తశుద్ధి,విశ్వాసం కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీలతో అగమైనా అభివృద్ధికి స్వస్తిపలికి పునర్జీవంతో నవ అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు తనను ఆశీర్వదించి ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలన్నారు అభివృద్ధిలో పాలమూరు ప్రాంతాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతాననిఅయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, సిద్ధార్థ రెడ్డి, విగ్నేశ్వర తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం వరకు 9 నామినేషన్లు దాఖలు : కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ లోక్ సభ (12) %ాజ%, పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి నాలగవ రోజు సోమవారం ఆరు (06) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. 01)పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ప్రసంగి %ా% ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 02 ) అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) అభ్యర్థిగా అంబోజు రవి%ా% ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 03)ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి తరపున వారి సతీమణి రాజ బన్సీ దేవి మల్లు, రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు, 04)భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా రేపల్లె శివ (ఆర్.ఎస్) ప్రవీణ్ కుమార్,%ా% రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు, 05)భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి రాములు,%ా%.. ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 06)భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్,%ా%. రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు, దాఖలు చేశారని వివరించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు మొత్తం 09 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు.

## పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** నాతో డబ్బు లేదు సాధ్యమైనంత వరకు పోరాడుతా.. విలువలతో కూడిన రాజకీయాలు చేసేందుకు నవ యువత ముందుకు రావాలి అని ప్రస్తుత రాజకీయాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య మనుగడ ప్రమాదంలో పడుతుంది.దీన్ని మార్చడం ఒక్క యువతతోనే సాధ్యం.తాను అన్ని ఆలోచించుకునే నామినేషన్ వేశాను అని పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం అన్నారు.లోక్ సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తిరుగుతా యువత ఆలోచించేలా చేస్తానన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ రామలింగం. నేటి యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ప్రజలు ఆలోచించి ఓటు వేసే ఆశీర్వదించాలని రామలింగం అన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456